ఎల్లమ్మతల్లి బోనాలకు విచ్చేయండి



కైలాపూర్ ఎల్లమ్మతల్లి అమ్మవారి కల్యాణం, బోనాలకు రావాలని ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆహ్వాన పత్రం అందజేస్తున్న నాయకులు

హైదర్‌నగర్, జూన్‌26 (ఆంధ్రజ్యోతి): ఆషాడమాసం తొలి ఆదివారం జూన్ 29న కేపీహెచ్‌బీ కాలనీ ఫేస్-7లోని కైలాపూర్ ఎల్లమ్మతల్లి కల్యాణ మహోత్సవం, పెద్దమ్మతల్లి బోనాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ వ్యవస్థాపకులు సంతోష్‌కుమార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి ఆహ్వాన పత్రం అందజేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ విజయశాంతికి శుభాకాంక్షలు



విజయశాంతికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు చెబుతున్న కర్క నాగరాజు, నాయకులు

హైదర్‌నగర్, జూన్‌26 (ఆంధ్రజ్యోతి): సినీనటి, ఎమ్మెల్సీ విజయశాంతిని కూకట్‌పల్లి నియోజకవర్గం ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు ఆధ్వర్యంలో గురువారం గనంలోని ఆమె నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూనియన్ లీడర్స్‌గా కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. ఏవైన సమస్యలు ఉంటే తనను సంప్రదిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మణ్, యూనియన్ ఉపాధ్యక్షుడు కృష్ణా, ఆఫీస్ కోఆర్డినేటర్ సురేష్, జాయింట్ సెక్రటరీ నాగార్జున, ఎస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పోతుల రాజేందర్‌కు సన్మానం



మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శి రాజేందర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

హైదర్‌నగర్, జూన్‌26 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శిగా పోతుల రాజేందర్ నియామకమైన సందర్భంగా ఆయన గురువారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానందనగర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ పోతుల రాజేందర్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వీరపనేని శ్రీనివాస్‌రావు, మున్నూరు కాపుసంఘం నాయకులు చింతకింది భూమయ్య, నాయుడు, శ్రీనివాస్, రవి, సత్యనారాయణ, రాకేష్, అల్లం మహేష్, శ్రీనివాస్, సతీష్, ప్రవీణ్‌కుమార్, శేఖర్, సుప్రీత్, వంశీ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తారమ్మ ఆలయం సుందరీకరణ పనుల పరిశీలన



చిత్తారమ్మ ఆలయ సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదర్‌నగర్, జూన్‌26 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్‌లోని చిత్తారమ్మ ఆలయం సుందరీకరణ పనులను గురువారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూకట్‌పల్లిలోని పురాతన ఆలయాలను పునర్‌నిర్మించి అన్ని మౌలిక సదుపాయాలకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. దేవాలయం బాగుంటేనే ఊరు బాగుంటుందని దైవభక్తి మనుషుల్లో మానత్వాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాధవరం శ్రీనివాస్‌రావు, తులసీరావు పాల్గొన్నారు.

మహిళల ఆర్థిక చేయూతకు తొలి ప్రాధాన్యం

- అర్హులంతా సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్‌లో చేరాలి
- ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో డీపీఓ రాజశేఖర్ పటేల్



ఇంటర్వ్యూ...

కేపీహెచ్‌బీకాలనీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మహిళలు అన్నీ రంగాల్లో రాణించేందుకు రాష్ట్రప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తోంది. ఎస్‌హెచ్‌జీ (సెల్ఫ్ హెల్ప్ గ్రూప్)లో చేరిన వారికి ఆర్థిక చేయూత ఇచ్చేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మహిళలట ఆర్థికంగా బలపడినప్పుడే ఆ కుటుంబ ఆర్థిక స్థితి మెరుగ్గా ఉంటుంది. అందువల్లే ఎస్‌హెచ్‌జీ సభ్యులకు ఉద్యోగం, ఉపాధి అవకాశాల్లో తొలి ప్రాధాన్యం కల్పిస్తున్నారు. మహిళా సంఘాల సాధికారతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ఇందిరా మహిళా క్యాంటీన్ల ఏర్పాటులో ఎస్‌హెచ్‌జీ సభ్యులకే తొలి ప్రాధాన్యం ఇచ్చారు. ఎస్‌హెచ్‌జీలకు సంబంధించి జీహెచ్‌ఎంసీ కూకట్‌పల్లి సర్కిల్ అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ (యూసీడీ) డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ (డీపీఓ) రాజశేఖర్ పటేల్ 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూ విశేషాలు.

ఆంధ్రజ్యోతి : కూకట్‌పల్లి పరిధిలో మహిళా గ్రూపుల పరిస్థితి ఎలా ఉంది ?

డీపీఓ : సర్కిల్ పరిధిలో 1973 గ్రూపులున్నాయి. కొత్తగా 2025-26 ఆర్థిక సంవత్సరంలో 7030 గ్రూపులు ఏర్పాటు చేయాలని మాకు టార్గెట్ పెట్టారు. ఇప్పటికే 100 గ్రూపులు తయారు చేసి 58 ఆన్‌లైన్‌లో కూడా నమోదు చేశాం. బస్తీలు,కాలనీల్లో సమావేశాలు ఏర్పాటుచేసి ఎస్‌హెచ్‌జీల్లో చేరేలా చూస్తున్నాం.

ఆంధ్రజ్యోతి : మహిళా సంఘంలో చేరడానికి అర్హత లేమిటి?

డీపీఓ : తెల్లరేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరూ అర్హులు. ప్రస్తుతం రేషన్ కార్డు లేకపోయినా ఓటర్ గుర్తింపు కార్డు ఆధారంగా గ్రూప్‌లో చేర్చుతున్నాం. కేంద్ర, రాష్ట్ర, జీహెచ్‌ఎంసీ ఎలాంటి కార్యక్రమాలకు పిలుపునిచ్చినా తొలుత మహిళా గ్రూపులో ఉన్న వారికే ప్రాధాన్యం ఉంటుంది. ఆర్థికంగా ప్రోత్సాహం లభిస్తోంది.

ఆంధ్రజ్యోతి : మహిళా గ్రూపులో చేరడంవల్ల కలిగే ప్రయోజనాలు?

డీపీఓ : 10 మంది సభ్యులు కలిస్తే ఒక గ్రూప్ ఏర్పడుతుంది. ఆయా గ్రూప్‌కు సీనియారిటీని బట్టి రూ.1.5 లక్షల నుంచి రూ.20 లక్షల వరకు పావలా వడ్డీకే రుణం లభిస్తోంది. తద్వారా కిరాణా, టైలరింగ్, ఐరన్ దుకాణాలు ఏర్పాటు చేసుకొని స్వయం ఉపాధి పొందవచ్చు.

నరికేసి.. వదిలేస్తారా?

- వానాకాలం ఆరంభం కావడంతో చెట్ల కొమ్మలపై అధికారుల దృష్టి
- కరెంటు తీగలకు తగులుతున్నాయని నరికివేత
- ఎక్కడ పడితే అక్కడ వేయడంతో కాలనీవాసుల ఇబ్బందులు



కూకట్‌పల్లి వెంకట్రావ్‌నగర్‌లో రోడ్డుపక్కనే ఉన్న చెట్ల కొమ్మలు

కూకట్‌పల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): వర్షాకాలం ఆరంభం కావడంతో విద్యుత్ శాఖ అధికారులు చెట్ల కొమ్మలపై దృష్టి సారించారు. ఎల్‌టీ, హెచ్‌టీ వైర్ల కింద ఉన్న చెట్ల కొమ్మలు పెరిగి కరెంటు తీగలకు తగులుతుండడంతో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతోంది. అందువల్ల అధికారులు తమ పరిధిలో ఉన్న చెట్ల కొమ్మలను ఏటా నరికివేస్తుంటారు. ఇందులో భాగంగా కూకట్‌పల్లి డివిజన్ పరిధిలో ఉన్న పలు కాలనీలలో 10 రోజుల కిందట విద్యుత్ శాఖ సిబ్బంది చెట్ల కొమ్మలను నరికివేశారు. కొన్ని కాలనీల్లో నరికిన కొమ్మలను అక్కడే వదిలేశారని స్థానికులు జీహెచ్‌ఎంసీ అధికారులకు ఫిర్యాదు చేశారు. వెంకట్రావ్‌నగర్ రోడ్ నంబర్ 6లో వారం రోజులుగా చాలా చోట్ల చెట్ల కొమ్మలు నరికి ఉండటంతో వాటిని తొలగించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

రోడ్లపైనే చెత్త

చాలా రోజుల క్రితమే కొమ్మలను నరికి రోడ్లపైనే ఎక్కడ పడితే అక్కడ వదిలేసి వెళ్లిపోయారు. మున్సిపల్ సిబ్బంది వాటిని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్డు పక్కకు తరలించారు. కొద్ది రోజులుగా వర్షాలు కురుస్తుండటంతో దానికి తోడు చెత్త రోడ్లపై నిలిచిఉండటంతో కాలనీలవాసులు ఇబ్బందులు పడుతున్నారు. నీటి నిల్వలతో దోమలు పెరిగే అవకాశం ఉందని దీంతో వ్యాధులు వచ్చే అవకాశం ఉందని వెంటనే పేరుకుపోయిన చెత్తను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

బాధ్యత విద్యుత్ అధికారులదే

కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలో చెత్త నివారణపై దృష్టిసారించాం. చెత్త తొలగింపుపై ఇప్పటికే ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం. రోడ్లపైన చెత్త వేయకుండా ఉండేలా రంగవల్లులు, సీసీ కెమెరా, మైక్‌సౌండ్ సిస్టమ్‌తో అవగాహన కల్పిస్తున్నాం. చెట్టుకొమ్మలను వదిలివేసిన వాటిపై విద్యుత్ అధికారులు చొరవతీసుకోవాలి. - సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ డీఈఈ శ్రీనివాసరావు, జీహెచ్‌ఎంసీ, కూకట్‌పల్లి సర్కిల్

ఇబ్బందులు ఉంటే సమస్య పరిష్కరిస్తాం

కూకట్‌పల్లి డివిజన్‌లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా విద్యుత్ వైర్లకు అడ్డుగా ఉన్న కొమ్మలను తొలగించాం. ఇప్పటికే పలుకాలనీల్లో ఉన్న కొమ్మలను తీసివేశాం. ఎక్కడైన ఇబ్బందులు ఉంటే సమస్యను వెంటనే పరిష్కరస్తాం.

- చైతన్య విద్యుత్ ఏఈ, కూకట్‌పల్లి

నేడు శ్రీజగన్నాథ రథయాత్ర

హైదర్‌నగర్, జూన్‌26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీ జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నట్లు ఇస్కాన్ సంస్థ డైరెక్టర్ మహా శృంగదాస్ ఓ ప్రకటనలో తెలిపారు. హైదర్‌నగర్‌లోని భ్రమరాంబ మల్లికార్జున థియేటర్ సమీపంలోని శ్రీవిజయలక్ష్మీ అమ్మవారి దేవాలయం నుంచి జేఎన్‌టీయూ, కేపీహెచ్‌బీ కాలనీ, కూకట్‌పల్లి వై జంక్షన్‌వరకు ఈ రథయాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రథయాత్రకు తరలి రావాలని పిలుపు నిచ్చారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హైదర్‌నగర్, జూన్‌26 (ఆంధ్రజ్యోతి): వెంకటేశ్వరనగర్ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10నుంచి 1గంట వరకు వెంకటేశ్వరనగర్, ఆల్విన్‌కాలనీ మెయిన్‌రోడ్‌లో విద్యుత్ ప్రసారం నిలిపివేయబడుతుందని ఏఈ పీరునాయక్ తెలిపారు. హెచ్‌ఎంటీహిల్స్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఉదయం 10నుంచి ఒంటిగంట వరకు అడ్డగుట్ట రోడ్డు నెంబర్ 1,2, సమతానగర్‌లో విద్యుత్ ఉండదు. అదేవిధంగా శ్రీనివాస ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు జయనగర్, మాధవినగర్, భాగ్యనగర్‌లో విద్యుత్ ఉండదు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం

- అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం
- పలు చోట్ల అవగాహన కార్యక్రమాలు



ర్యాలీలో పాల్గొన్న పోలీసులు, జేఎన్‌టీయూ విద్యార్థులు



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ

హైదర్‌నగర్, జూన్‌26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ మత్తు పదార్థాల నిరోధకశాఖ ఉత్తర్వులను అనుసరించి కళాశాలలో వివిధ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు బాగు చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని, చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ, మాదక ద్రవ్య వ్యతిరేక బృందం కన్వీనర్ శ్రావణి, డాక్టర్ లక్ష్మయ్య, విశ్వేశ్వరశర్మ, డాక్టర్ ఉత్తర ఫాల్గుణితో పాటు పలువురు పాల్గొన్నారు.

భవిష్యత్ నాశనం చేసుకోవద్దు: ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి

హైదర్‌నగర్, జూన్‌26 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మాదక ద్రవ్యాలు వద్దు.. జీవితం ముద్దు అని కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ సిబ్బంది కూకట్‌పల్లి జేఎన్‌టీయూ వద్ద సే నో టూ డ్రగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు అలవాటు కాకూడదని, వారి భవిష్యత్ ను వారే సరిదిద్దుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారు ఐఏఎస్, ఐపీఎస్‌లు అయ్యారన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లో ఉందని, ఎదిగే వయస్సులో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాక్షించారు. ఎవరికైనా డ్రగ్స్ గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో కేపీహెచ్‌బీ ట్రాఫిక్‌ఇన్‌స్పెక్టర్ జానయ్య, డీఐ రవికుమార్, ఎస్సైలు లింగం, మోనికారెడ్డి, శ్రీలతారెడ్డి, రూప, పోలీస్‌సిబ్బంది, జేఎన్‌టీయూ సిబ్బంది పాల్గొన్నారు.

గాయత్రి నగర్‌లో పౌరుల ర్యాలీ

అల్లాపూర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): 'సే నో టు డ్రగ్స్' అంటూ నినదిస్తూ అల్లాపూర్ డివిజన్ గాయత్రి నగర్‌లో గురువారం ర్యాలీ నిర్వహించారు. అల్లాపూర్ పోలీస్ స్టేషన్ సీఐ వెంకట రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో అనేక మంది పాల్గొన్నారు. అల్లాపూర్ నుంచి శ్రీ వివేకానంద వరకు జరిగిన ఈ ర్యాలీలో సీఐ మాట్లాడుతూ.. మత్తు ఉచ్చు నుంచి యువత తమను తాము కాపాడుకోవాలని, డ్రగ్స్ సమాజానికి పట్టిన చీడపురుగని అన్నారు. తమ పరిసరాల్లో ఎవరన్నా డ్రగ్స్ సేవిస్తున్నారని గమనిస్తే వెంటనే పోలీస్ కంట్రోల్ 100 కు డయల్ చేయాలని సూచించారు.



వివేకానందనగర్ కూడలిలో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహిస్తున్న స్థానికులు

సమస్యల పరిష్కారానికి కృషి

సాయిపద్మజ కాలనీవాసులకు ఎంపీ ఈటల హామీ



ఎంపీ ఈటలను శాలువాతో సత్కరిస్తున్న కాలనీవాసులు

కూకట్‌పల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): సాయిపద్మజ కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తానని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఓల్డ్‌బోయినపల్లి డివిజన్ పరిధిలోని సాయిపద్మజ కాలనీలో గురువారం ఆయన పర్యటించారు. కాలనీవాసులు కాలనీలోని పలు సమస్యలను ఈటల దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి కృషి చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన డాక్టర్ రంగరావు మాట్లాడుతూ, ఈటల నేతృత్వంలో బీజేపీ మరింత బలపడి తెలంగాణలో అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం కాలనీవాసులు ఎంపీని ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో తిరుపతియాదవ్, వివేక్‌రెడ్డి, వెంకట్రామిరెడ్డి, తులసీదాస్, నరేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సమస్యలు పరిష్కరించండి

- జెడ్సీని కోరిన ఎమ్మెల్యే కృష్ణారావు



జెడ్సీ అపూర్వచౌహాన్‌కు సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న కృష్ణారావు

కూకట్‌పల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి నియోజవర్గంలో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ (జెడ్సీ) అపూర్వచౌహాన్‌ను ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కోరారు. గురువారం జీహెచ్‌ఎంసీ కార్యాలయంలో జెడ్సీని కలిసి నియోజకవర్గ సమస్యలపై వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన నియోజవర్గంలోని ప్రతి డివిజన్‌లో ఉన్న సమస్యలను వివరించారు. గత నెల రోజులుగా ప్రతి డివిజన్‌లో క్షేత్రస్థాయిలో పర్యటించి కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను నేరుగా తెలుసుకున్నానని తెలిపారు. పలు కాలనీల ప్రజలు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తమ కాలనీల్లో ఉన్న డ్రైనేజీ, పారిశుధ్యం, అంతర్గత రోడ్లు, తాగునీటి సరఫరాలో లోప్రెషర్ తదితర సమస్యల ను తన దృష్టికి తీసుకొచ్చారని కృష్ణారావు అన్నారు. డివిజన్ల వారీగా ఉన్న సమస్యలను జెడ్సీకి వివరించారు. కూకట్‌పల్లి సర్కిల్‌కు రూ. 1059.30 లక్షలు, కూకట్‌పల్లి, మూసాపేట సర్కిళ్లకు కలిపి రూ. 3490,50 లక్షలు నిధులు మంజూరు చేసి వీటినంత త్వరగా అభివృద్ధి పనులు చేపట్టాలని జోనల్ కమిషనర్‌ను ఎమ్మెల్యే కోరారు.

చదువుల్లో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్

కూకట్‌పల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చక్కగా చదువుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ఆయన బాలానగర్ డివిజన్ ఫిరోజ్‌గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య బోధిస్తారన్నారు. చదువుల్లో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో నాయకులు ప్రభాకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి బీజేపీ నూతన కార్యవర్గం



నూతన కార్యవర్గంతో రవికుమార్‌యాదవ్

హైదర్‌నగర్, జూన్‌26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్ బీజేపీ నూతన కార్యవర్గం నియామకం గురువారం ఎంపిక చేశారు. ఆల్విన్‌కాలనీ పటేల్‌కుంటలోని పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు బాలు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జీ రవికుమార్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ వికసిత్ భారత్‌పై అవగాహన కల్పించారు. ఎంపికైన కార్యవర్గం పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఉపాధ్యక్షుడిగా శివగౌడ్, కవిత, ప్రశాంత్, మురళీ, ప్రధాన కార్యదర్శులు శ్రీకాంత్‌యాదవ్, సంపత్, కార్యదర్శులు కిరణ్, రజిని, సురేష్, మహేష్. కోశాధికారిగా విజయ్, కమిటీ సభ్యులు ఉన్నారు.

ఇదేమి చోద్యం..!

- అక్రమ పార్కింగ్‌కు అడ్డాగా మాధవరం వంతెన
- వాహనాల రాకపోకలకు అంతరాయం
- రాత్రయితే చాలు.. మద్యం ప్రియులకు నిలయం
- భయాందోళనలకు గురవుతున్న పాదచారులు, మహిళలు
- పట్టించుకోని కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు



మాధవరం వంతెనపై వాహనాల పార్కింగ్

హైదర్‌నగర్, జూన్‌26 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ మాధవరం కాలనీ నాలాపై నుండి రాకపోకలు సాగించేందుకు నూతనంగా నిర్మించిన వంతెన అక్రమ పార్కింగ్‌కు అడ్డాగా మారింది. పగలూ రాత్రి తేడా లేకుండా పరిసర ప్రాంతాల వారు తమ కార్లు, ఆటోలు, వ్యాన్లు, ఈ వంతెనపై ఇరువైపులా నిలిపి ఉంచుతున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఉదయం పాఠశాలలు, కార్యాలయాలకు వెళ్లే వారితో ట్రాఫిక్ జాం ఏర్పడుతుంది. ఈ వంతెనపై వీధి దీపాలను ఏర్పాటు చేయకపోవడంతో ఈ ప్రాంతం రాత్రి సమయాల్లో మందుబాబులకు అడ్డాగా మారింది. ఇక్కడ వారు కార్లు నిలుపుకుని అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి సమయంలో పాదచారులు, మహిళలు భయాందోళనలకు గురవుతున్నారు. అన్నీ సక్రమంగా ఉన్నా రోడ్డుపై నిలబడి చలాన్లు విధించే కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు ఇక్కడ చేస్తున్న అక్రమ పార్కింగ్‌ను పట్టించుకోక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకుని వంతెనపై నిలిపి ఉంచుతున్న వాహనాల పార్కింగ్‌కు అడ్డుకట్టవేసి ట్రాఫిక్‌జాం కాకుండా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

అక్రమపార్కింగ్‌కు అడ్డుకట్టవేయాలి

మాధవరం కాలనీ వంతెనపై వాహనాలను అక్రమ పార్కింగ్ చేయడంతో కాలనీ వాసులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో మద్యం తాగుతుండడంతో మహిళలు రాకపోకలు సాగించేందుకు భయపడుతున్నారు. ఎవరైన ప్రశ్నిస్తే వారిని దుర్భాషలాడుతూ వాగ్వాదానికి దిగుతున్నారు. ఇప్పటికైన ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలి.

- కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు, వీరస్వామి

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



హైదర్‌నగర్, జూన్‌26 (ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జీ జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. గురువారం సీఎం సహాయనిధి చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఆర్థిక భద్రతను అందించే శక్తివంతమైన సాధనమని, ప్రతీ కుటుంబానికి కొంత ఊరటనిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బాషిపాక యాదగిరి, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలి

● కార్మిక నేతల వినతి

నిజాంపేట్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పాలబిందెల శ్రీనివాస్, సీఐటీయూ జిల్లా నాయ కుడు చంద్రశేఖర్ మున్సిపల్ కార్మికులను విజ్ఞప్తి చేశారు. వామపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో 9న జరిగే సమ్మెకు సంబంధించిన నోటీసును గురువారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎండీ సాబేరు అలీకి అందజేశారు. కార్మికుల సమస్యలపై సానుకూలంగా ఉండాలని కమిషనర్‌కు వారు విజ్ఞప్తి చేశారు. అనంతరం శీనివాస్, చంద్రశేఖర్‌లు మాట్లాడుతూ, నరేంద్ర మోదీ 3వ సారి భారత ప్రధానిగా ఎన్నికైన తర్వాత దేశ వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేటీ కరణ చేసి ఆదానీ, అంబానీలకు దోచి పెట్టే పనిలో భాగంగా దేశ వ్యాప్తకార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నారని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశ వ్యాప్త సమ్మెకు ఆల్ ట్రేడ్ యూనియన్స్ ఆధ్వర్యంలో పిలుపునివ్వడం జరిగిందన్నారు. కార్యక్రమంలో వామపక్ష కార్మిక నాయకులు రవి, పెంటయ్య, యాదగిరి పాల్గొన్నారు.



ఎలక్ట్రిక్ వాహనాన్ని ప్రారంభిస్తున్న కమిషనర్ సాబేరు అలీ

గృహ వ్యర్థాల సేకరణకు ఎలక్ట్రిక్ వాహనం

● ప్రారంభించిన నిజాంపేట కార్పొరేషన్ కమిషనర్

నిజాంపేట్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ కార్పొరేషన్‌లో కొనసాగుతున్న '100 రోజుల తెలంగాణ రైజింగ్ 2047' కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ సాబేరు గృహవిపత్తు వ్యర్థాల సేకరణ పర్యావరణ హితపూరితమైన మోంట్రా ఎలక్ట్రిక్ 27 హెచ్‌బి నాలుగు చక్రాల వాహనాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ఈ ఎలక్ట్రిక్ వాహనం సుస్థిర నగరాభివృద్ధిలో ఒక కీలకమైన అడుగని, హరిత పద్ధతిలో వ్యర్థాల నిర్వహణను ప్రోత్సహిస్తుందన్నారు. ఈ ఎలక్ట్రిక్ వాహనం వల్ల వాయు కాలుష్యాన్ని తగ్గించడం, ఇంధన వినియోగం, నిర్వాహణ ఖర్చులను తగ్గించడం, పరిశుభ్రమైన హరిత నగరాభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు.



ఉత్సవాలను ప్రారంభిస్తున్న కొలన్ తేజా శ్రీనివాస్‌రెడ్డి

కనకదుర్గమ్మ గుడిలో వారాహి నవరాత్రులు ప్రారంభం

నిజాంపేట్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్‌లోని కనకదుర్గ ఆలయంలో 10 రోజుల పాటు నిర్వహించనున్న వారాహి నవరాత్రులు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ ధర్మకర్త కొలన్ తేజా శ్రీనివాస్‌రెడ్డి పూజలు ప్రారంభించారు. అమ్మవారి మూల మంత్రం, హోమాలతో అర్చకులు సత్యం, స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పూజల్లో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి దయ, ఆశీస్సులతో క్షేమంగా ఉండాలని వారు కోరుకున్నారు.



షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కార్పొరేటర్ జగన్, తదితరులు

ఆలయాల అభివృద్ధికి కృషి

జీడిమెట్ల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఆలయాల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని జగద్గిరిగుట్ట డివిజన్ కార్పొరేటర్ కొలుకుల జగన్ అన్నారు. డివిజన్ పరిధిలోని మగ్దుంనగర్‌లోని నల్లపోచమ్మ,మహంకాళి అమ్మవార్ల ఆలయంలో షెడ్డు నిర్మాణానికి గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం షెడ్డు నిర్మాణ దాతలు బి.కృష్ణగౌడ్, గణేష్‌గౌడ్‌లను కమిటీ సభ్యులు సన్మానించారు. కార్యక్రమంలో కొలుకు సత్యనారాయణ, నారా నరేందర్, విట్టల్‌గౌడ్, జైహింద్ పాల్గొన్నారు.

పార్కు స్థలంలో నిర్మాణ పనులు..

అడ్డుకున్న అధికారులు

● స్థల పరిరక్షణపై చర్యలు తీసుకోకపోవడంపై జనం విమర్శలు

కుత్బుల్లాపూర్/పేట్‌బషీరాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ రుక్మిణి ఎస్టేట్స్‌లోని ఓ పార్కు స్థలంలో గురువారం నిర్మాణ పనులు జరుగుతున్నాయనే సమాచారంతో ఉప కమిషనర్ నర్సింహ సిబ్బందితో కలిసి అక్కడికి వెళ్లి అడ్డుకున్నారు. పనులను నిలిపేయాలని డీసీ ఆదేశించడంతో పనులు చేస్తున్న వారు అక్కడి నుంచి వెళ్లిపోయారు. అయితే సాయంత్రం మళ్లీ పనులు ప్రారంభించడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత మూడు, నాలుగేళ్లుగా ఈ స్థలంలో పనులు జరుగుతుండటం, మున్సిపల్ అధికారులు వచ్చి నిలిపివేయడం పరిపాటిగా మారిందని, స్థల పరిరక్షణకు మాత్రం అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదులు అందినప్పుడు వస్తున్న అధికారులు ఆ తర్వాత పట్టించుకోకపోవడంతోనే కుత్బుల్లాపూర్‌లోని పలు పార్కులు అన్యాక్రాంతవుతున్నాయని నియోజకవర్గ ప్రజల అంటున్నారు. సుమారు రూ.5 కోట్ల విలువ చేసే పార్కు స్థలం ఇలా కబ్జా అవుతున్నా అధికారులు.. దాని రక్షణపై దృష్టి పెట్టకపోవడం విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈవిషయంపై వివరణ కోరేందుకు ఉప కమిషనర్ నర్సింహకు ఆంధ్రజ్యోతి ప్రతినిధి ఫోన్ చేయగా స్పందించలేదు



నిర్మాణ పనులను పనులను అడ్డుకుంటున్న డీసీ నర్సింహ



చెక్కులను పంపిణీ చేస్తున్న కొలన్ హన్మంత్‌రెడ్డి

సీఎం రిలీఫ్ ఫండ్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నిజాంపేట్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మంది పేద ప్రజలకు మేలు జరుగుతోందని, అనారోగ్యం బారిన పడిన పేదలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి అన్నారు. గురువారం బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రూ. 2.5 లక్షల విలువ చేసే సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఏడుగురు బాధితులకు పంపిణీ చేశారు. కార్యక్రమ ంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎ. జేమ్స్ , మాజీ కార్పొరేటర్ పాల కృష్ణ, నాయకుల సంజీవరెడ్డి, శ్రీనివాస్, పండరీరావు, సంతోష్, ఎండి లాయక్, హంజాద్, సఫీ,సురేందర్‌రెడ్డి, గఫర్, అజయ్, తులసిరెడ్డి ఉన్నారు.

ప్రమాదాలను పట్టించుకోరా?

- మూలమలుపులో యూటర్న్ చేస్తున్న వాహనదారులు
- తరచూ ప్రమాదాలకు గురవుతున్న ద్విచక్ర వాహనదారులు

గాజులరామారం, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): మూలమలుపు వద్ద ప్రమాదాలు జరుగుతున్నా ట్రాఫిక్ పోలీసులు పట్టించు కోవడం లేదు. గాజులరామారం గ్రామం చిత్తారమ్మ దేవి ఆలయం ఎదురుగా వాహనదారులు ప్రమాదకరంగా యూటర్న్ తీసుకుంటున్నారు. దీంతో గాజులరామారం గ్రామం నుంచి వచ్చే వాహనదారులకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు వేగంగా తమ వాహనాలను నడుపుతూ ఈ మూలమలుపు వద్ద ఇతర వాహనాలను ఢీకొట్టి ప్రమాదాలకు గురవుతున్నారు. నెల రోజుల వ్యవధిలో ఈ యూటర్న్ వద్ద పది ప్రమాదాలు జరిగాయని స్థానికులు తెలిపారు. ఆదివారం సెలవు కావడంతో ఈ ఆలయానికి భక్తులు తమ కుటుంబ సభ్యులతో కలిసి వస్తుంటారు. దర్శనం అనంతరం ఆలయం నుంచి బయటకు వచ్చే సమయంలో యూటర్న్ తీసుకుంటున్న వాహనాలు వేగంగా దూసుకు రావడంతో భయభ్రాంతులకు గురవుతున్నామని భక్తులు చెప్తున్నారు. ఇక్కడ జరుగుతున్న ప్రమాదాలను గుర్తించి జీడిమెట్ల ట్రాఫిక్ పోలీసులు గతంలో మూలమలుపు వద్ద రోడ్డుపై ప్లాస్టిక్ డివైడర్లను ఏర్పాటు చేశారు. కానీ వాటి పైనుంచి భారీ వాహనాలు వెళ్లడంతో అవి పూర్తిగా ధ్వంసమయ్యాయి. ప్రమాదాల నివారణ కోసం అధికారులు రోడ్డుపై సిమెంట్ దిమ్మలను ఏర్పాటు చేయాలని గాజులరామారం గ్రామస్తులు కోరుతున్నారు.



ప్రమాదకరంగా యూటర్న్ తీసుకుంటున్న వాహనదారులు



డీసీకి వినతిపత్రం అందజేస్తున్న స్థానికులు

వెన్నెలగడ్డ లింకురోడ్డును ఆపాలి

కుత్బుల్లాపూర్ సర్కిల్ డీసీకి స్థానికుల వినతి

కుత్బుల్లాపూర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ సర్కిల్ పరిధి వెన్నెలగడ్డ ప్రధాన రహదారిలోని సెయింట్ ఆంథోని స్కూల్ నుంచి వెన్నెలగడ్డ మీదుగా సుభాష్‌నగర్ పైప్‌లైన్ రోడ్డు వరకు లింకు రోడ్డును వేసేందుకు అధికారులు నిర్ణయించారు. ఈనేపథ్యంలో రోడ్డు విస్తరణ కోసం కొందరి నివాసాలకు ఇటీవల అధికారులు మార్కింగ్ చేసి నోటీసులు అందజేశారు. దీంతో స్థానికులు గురువారం కుత్బుల్లాపూర్ సర్కిల్ ఉప కమిషనర్ (డీసీ) నర్సింహను కలిసి రోడ్డును వేయొద్దని వినతిపత్రం అందజేశారు. తాము ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా కొన్నేళ్ల క్రితం ఇల్లు కట్టుకున్నామని, వాటిని కూల్చేస్తే నిరుపేదలమైన తాము మానసిక, ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని వినతి పత్రంలో కోరారు. డీసీని కలిసిన వారిలో జ్ఞానేశ్వర్ ముదిరాజ్, బాలమల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

● బీజేపీ నేత భరత్‌సంహారెడ్డి

పేట్‌బషీరాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : జీడిమెట్ల డివిజన్ శ్రీనివాస్‌నగర్ ఫేజ్-3లో మురుగునీరు, తాగునీటి సమస్యతో తీవ్ర పడుతున్నామని కాలనీ వాసులు బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి భరత సింహారెడ్డికి ఫిర్యాదు చేశారు. దీంతో ఆయన కాలనీలో పర్యటించి సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల గురించి స్థానికులను అడిగి తెలుసుకున్నారు. కాలనీవాసులోని సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తాని భరతసింహారెడ్డి కాలనీవాసులకు హామీ ఇచ్చారు. కాలనీ అధ్యక్షులు రవి, శ్రవణ్‌బోస్, అలివేలు, సంపత్, సుందర్, సుధాకర్ పాల్గొన్నారు.

'గేమ్ ఛేంజర్-2025' అవార్డులకు దరఖాస్తులు ఆహ్వానం

నిజాంపేట్, జూన్ 26(ఆంధ్రజ్యోతి): విశ్వ గురువు వరల్డ్ రికార్డు సంస్థ దశమ వార్షికోత్సవం సందర్భంగా 'గేమ్ ఛేంజర్-2025' అవార్డులను అందించనున్నట్టు ఆ సంస్థ ఫౌండర్ సీఈఓ సత్యవోలు రాంబాబు తెలిపారు. కళలు, సాంస్కృతిక, జ్యోతిష్యం, వ్యాపారం, వైద్యం, విద్య, సామాజిక సేవ, వినోదం, మీడియా తదితర రంగాలతో పాటు కవులు, గాయకులు, కళాకారులకు ఈ అవార్డులు అందజేస్తామన్నారు. అర్హులు జూలై 5వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని సత్యవోలు రాంబాబు కోరారు. ఇతర వివరాలకు ఫోన్ నం .9959971679ను సంప్రదించాలన్నారు.

సర్టిఫికెట్లు సత్వరమే జారీ చేయండి

● రెవెన్యూ అధికారులకు జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశం

దుండిగల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కులం, నివాసం, ఆదాయం తదితర సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను పరిశీలించి తక్షణమే సర్టిఫికెట్లు జారీ చేయాలని రెవెన్యూ అధికారులను మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి ఆదేశించారు. గురువారం ఉదయం 10 గంటలకు ఆయన గాజులరామారంలోని కుత్బుల్లాపూర్ రెవెన్యూ కార్యాలయాన్ని, మండల కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సేవ ద్వారా దరఖాస్తు చేసుకున్న వివిధ రకాల దరఖాస్తులను, వాటికి సంబంధించిన రెవెన్యూ రికార్డులు, రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని పెండింగ్‌లో ఉన్న కులం, స్థానికత, ఆదాయం తదితర సర్టిఫికెట్ల కోసం వచ్చిన దరఖాస్తులను విచారించి సత్వరం ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలన్నారు. దరఖాస్తుల పరిశీలన, సర్టిఫికెట్ల జారీ ప్రక్రియలో ఎలాంటి తప్పులు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.



కుత్బుల్లాపూర్ రెవెన్యూ కార్యాలయంలో పెండింగ్‌లో దరఖాస్తులను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి

ప్రభుత్వ భూముల పరిశీలన..

దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి గాజులరామారంలోని సర్వేనెంబర్లు 307, 342ల్లో గల ప్రభుత్వ భూములను పరిశీలించి, అందుకు సంబంధించిన మ్యాప్‌లను కూడా పరిశీలించారు. ఆ భూముల హద్దులు, భూమి యొక్క పూర్తి వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములు కబ్జా అవుతున్నట్లు ఫిర్యాదులు అధికంగా వస్తున్నాయని, ఆక్రమణలను వెంటనే తొలగించాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ భూములు కబ్జా కాకుండా ప్రతిష్ఠమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ వెంట మల్కాజిగిరి ఆర్‌డీఓ శ్యామ్‌ప్రసాద్, ఇన్‌చార్జి తహసీల్దార్ స్వామి, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

డ్రగ్స్‌కు బానిసలు కావొద్దు

● ఏసీపీ బాలగంగిరెడ్డి

పేట్‌బషీరాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : డ్రగ్స్‌కు బానిసలు కావద్దని పేట్‌బషీరాబాద్ ఏసీపీ బాలగంగిరెడ్డి అన్నారు. ప్రపంచ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున పోలీసులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, డ్రగ్స్‌కు బానిసలుగా మారి అమూల్యమైన జీవితాలను నాశనం చేసుకోవద్దని ర్యాలీ పాల్గొన్న విద్యార్థులతో కలిసి నినాదాలు చేశారు. యువత మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మత్తు పదార్థాలతో కలిగే నష్టాలను విద్యార్థులకు వివరించారు. ఎవరైనా మత్తు పదార్థాలు తీసుకున్నా, రవాణా చేసినా పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ విజయవర్ధన్, ఎస్సైలు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అడ్డుకోవాలి

నిజాంపేట్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మాదక ద్రవ్యాల దుర్వినియోగ వ్యతిరేక దినోత్సవం సందర్భంగా బాచుపల్లి సీఐ ఉపేందర్ ఆధ్వర్యంలో గురువారం పోలీసులు బాచుపల్లి రాజీవ్‌గాంధీనగర్‌లోని బీవీఆర్‌ఐటీ కళాశాలలో మాదక ద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. మాదకద్రవ్యాల దుర్వినియోగాన్ని అడ్డుకోవాలని సీఐ పిలుపునిచ్చారు. మాదక ద్రవ్యాలను వినియోగించడం వల్ల కలిగే హాని, ప్రమాదాలు, నివారణ వ్యూహాలు, హెల్ప్‌లైన్ సమాచారాన్ని విద్యార్థులు, సిబ్బందికి తెలియజేశారు. మాదక ద్రవ్య దుర్వినియోగ వ్యతిరేకంగా పోరాటంలో యువత భాగస్వామ్యం గురించి పోలీసులు వివరించారు. ర్యాలీ, అవగాహన కార్యక్రమంలో బీవీఆర్‌ఐటీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న బాచుపల్లి పోలీసులు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

పేట్ బషీరాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : సాంకేతిక మరమ్మతుల కారణంగా పేట్ బషీరాబాద్ సబ్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా ఉండదని ఏఈ జ్ఞానేశ్వర్ తెలిపారు. జయరాంనగర్ ఫీడర్‌లోని జయరాంనగర్, శ్రీకృష్ణనగర్, జేకేనగర్, గణేష్‌నగర్, రుక్మిణి ఎస్టేట్స్ పరిసరాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు విద్యుత్ ఉండదన్నారు. సుచిత్ర ఫీడర్ పరిధిలోని సుచిత్ర ప్రధాన రహదారి, కరాచీ బేకరీ, టీఎస్‌ఆర్ అపార్ట్‌మెంట్స్ ప్రాంతాల్లో మ. 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ ఉండదని, వినియోగదారులు తమ సిబ్బందికి సహకరించాలని ఏఈ కోరారు.



రోడ్డు విస్తరణ పనులపై చర్చిస్తున్న అధికారులు

త్వరలో 'నూజివీడు' రోడ్డు పనులు ప్రారంభం

పేట్‌బషీరాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని నూజివీడు రోడ్డు విస్తరణ పనులు చేపట్టేందుకు హెచ్‌ఎండీఏ అధికారులు ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. శివాలయం నుంచి దూలపల్లి ప్రధాన రహదారి వరకు 100 ఫీట్ల రోడ్డుగా విస్తరించేందుకు హెచ్‌ఎండీ రూ.2.5 కోట్లు మంజూరు చేసిందని ఎస్ఈ సలీం, ఈఈ హరికృష్ణ, డీఈ సత్యప్రసాద్ తెలిపారు. త్వరలోనే పనులు ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జెమ్మి దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

విషవాయువులతో జనం విలవిల

- ఘాటుతో మూడు రోజులుగా ఉక్కిరిబిక్కిరి
- పత్తాలేని పీసీబీ అధికారులు

జీడిమెట్ల, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల పారిశ్రామికవాడలోని రసాయన పరిశ్రమలు విడుదల చేస్తున్న విషవాయువులతో పరిసర ప్రాంత్రాల ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మూడు రోజులుగా కొన్ని రసాయన పరిశ్రమలు రాత్రి, పగలు అనే తేడా లేకుండా జనావాసాల పైకి విషవాయువులను వదిలేస్తున్నాయి. దీంతో రామిరెడ్డినగర్, ఎస్‌ఆర్‌నాయక్‌నగర్, అపురూపకాలనీ, సుభాష్‌నగర్ ప్రజలు విషవాయువులను పీల్చి అనారోగ్యం పాలవుతున్నారు. విషవాయువుల ఘాటుకు ఇంటి బయట కూడా కూర్చునే పరిస్థితి లేకుండా పోయిందని స్థానికులు వాపోతున్నారు. కాలుష్య నియంత్రణ బోర్డు(పీసీబీ) కార్యాలయం ఎక్కడ ఉందో ప్రజలకు తెలియని పరిస్థితి ఉండటం, కనీసం ఆ కార్యాలయ అధికారులైనా ప్రజలకు అందుబాటులో లేకపోవడంతో తమ బాధను ఎవరికి చెప్పుకోవాలో తెలియక ప్రజలు అల్లాడి పోతున్నారు. కాలుష్య నియంత్రణ బోర్డు కార్యాలయాన్ని జీడిమెట్లకు మార్చాలని స్థానికులు కోరుతున్నా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. తక్షణమే కాలుష్య నియంత్రణ బోర్డు అధికారులు జీడిమెట్లలోని కెమికల్ కంపెనీలపై నిఘా ఏర్పాటు చేసి విషవాయివులు వదులుతున్న పరి శ్రమలను సీజ్ చేసి, నిర్వాహకులను కఠినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు.



నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ శంకర్‌రెడ్డి

బైక్‌లు కొట్టేసి జల్సాలు

● ముగ్గురు దొంగల అరెస్టు, 9 ద్విచక్రవాహనాల స్వాధీనం

దుండిగల్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): పార్కు చేసిన ద్విచక్ర వాహనాలను దొంగిలించి, వాటిని విక్రయించగా వచ్చిన సొమ్ముతో జల్సాలు చేసుకుంటున్న ముగ్గురు నిందితులను దుండిగల్ పోలీసులు అరెస్టు చేసి గురువారం రిమాండ్‌కు తరలించారు. మేడ్చల్ ఏసీపీ శంకర్‌రెడ్డి దుండిగల్ సీఐ సతీష్, సూరారం సీఐ భరత్‌లతో కలిసి విలేకరులకు గురువారం తెలిపిన వివరాల ప్రకారం... జగద్గిరిగుట్ట ప్రాంతానికి చెందిన ఎస్‌కే ఫైజల్, ఎస్‌కే అబ్దుల్లా, సతీష్‌లు జులాయిగా తిరుగుతుంటారు. బైకులను చోరీ చేసి, వాటిని విక్రయించగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తుంటారు. ఇదే క్రమంలో గాగిల్లాపూర్ బస్టాండ్ దగ్గర ఖాళీ స్థలంలో పెట్టిన రెండు బైక్‌లు, ఒక స్కూటీని దొంగిలించారు. ఆ తర్వాత బాలానగర్‌లోని డీ మార్టు వద్ద పార్కింగ్‌లో పెట్టిన ఒక స్కూటీని, ఒక బైక్‌ను దొంగిలించారు. అలాగే, సూరారంలోని అరోరా ఫార్మా వద్ద పార్కింగ్‌లో ఉన్న ఒక బైక్స్‌ను అపహరించారు. మొత్తం 9 ద్విచక్రవాహనాలను దొంగిలించారు. వాటిని విక్రయించగా వచ్చిన డబ్బులతో జల్సాలు చేస్తూ జీవిస్తున్నారు. ఇలాఉండగా, వీరి వ్యవహారంపై విశ్వసనీయ సమాచారం అందుకున్న దుండిగల్ పోలీసు స్టేషన్ క్రైమ్ విభాగం సిబ్బంది గురువారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో బహదూర్‌పల్లి ఎక్స్ రోడ్డు నుంచి సూరారం వెళ్లే దారిలో నిందితులందరినీ అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వారు ద్విచక్ర వాహనాల చోరీకి పాల్పడినట్టు అంగీకరించారు. వారి నుంచి 9 వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఎస్‌కే ఫైజల్, ఎస్‌కే అబ్దుల్లా, సతీష్‌లపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించామని ఏసీపీ శంకర్‌రెడ్డి తెలిపారు.



విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేస్తున్న క్రాంతికిరణ్ తదితరులు

ప్రభుత్వ స్కూళ్ల విద్యార్థులకు చేయూతనందించాలి

● సంఘ సేవకుడు ఎర్రోళ్ల క్రాంతికిరణ్

పేట్‌బషీరాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు చేయూతనందించేందుకు దాతలు ముందుకు రావాలని సంఘ సేవకుడు ఎర్రోళ్ల క్రాంతికిరణ్ అన్నారు. జీడిమెట్ల ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలకు, వెన్నెలగడ్డ ప్రాథమిక పాఠశాలకు చెందిన 900 మంది విద్యార్థులకు ఆయన మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంట సిద్ధిరాములుతో కలిసి భోజనం చేసే ప్లేట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, చదువుకున్న పాఠశాలను గుర్తుంచుకుని తమ సంపాదనలో ఎంతో కొంత నేటి యువత తరానికి అందజేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. కార్యక్రమంలో గ్రామ యువకులు బర్మ నరేష్, సందీప్, జయప్రకాష్, అక్షయ్, విజయ్, సతీష్ పాల్గొన్నారు.



జనం లేక వెలవెలబోతున్న ఆర్టీఏ కార్యాలయం పరిసరాలు

నిర్మానుష్యంగా మేడ్చల్ ఆర్టీఏ కార్యాలయం

పేట్‌బషీరాబాద్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలోని ఉప్పల్, తిరుమలగిరి రవాణా శాఖ కార్యాలయాల్లో గురువారం ఏసీబీ దాడుల నేపథ్యంలో జనంతో ఎప్పుడూ కిక్కిరిసి ఉండే పేట్‌బషీరాబాద్‌లోని జిల్లా రవాణా శాఖ కార్యాలయం వెలవెలబోయింది. వాహనాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ వంటి వివిధ పనులపై వచ్చేవారితో రద్దీగా ఉండే ఆర్టీఏ కార్యాలయంలో మధ్యాహ్నం సమయంలో నిర్మానుష్యంగా మారింది. దీంతో కార్యాలయానికి వచ్చిన కొందరు అసలు ఏమైందంటూ అక్కడి వారిని వాకబు చేయడం కనిపించింది.

ఎల్లమ్మతల్లి బోనాలకు విచ్చేయండి



కైలాపూర్ ఎల్లమ్మతల్లి అమ్మవారి కల్యాణం, బోనాలకు రావాలని ఎంపీ ఈటల రాజేందర్‌కు ఆహ్వాన పత్రం అందజేస్తున్న నాయకులు

హైదర్‌నగర్, జూన్26 (ఆంధ్రజ్యోతి): ఆషాఢమాసం తొలి ఆదివారం జూన్ 29న కేపీహెచ్‌బీ కాలనీ ఫేస్-7లోని కైలాపూర్ ఎల్లమ్మతల్లి కల్యాణ మహోత్సవం, పెద్దమ్మతల్లి బోనాలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ వ్యవస్థాపకులు సంతోష్‌కుమార్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఎంపీ ఈటల రాజేందర్‌ను కలిసి ఆహ్వాన పత్రం అందజేసి ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ విజయశాంతికి శుభాకాంక్షలు



విజయశాంతికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు చెబుతున్న కర్క నాగరాజు, నాయకులు

హైదర్‌నగర్, జూన్26 (ఆంధ్రజ్యోతి): సినీనటి, ఎమ్మెల్సీ విజయశాంతిని కూకట్‌పల్లి నియోజకవర్గం ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడు, హిందుస్థాన్ ఏరోనాటిక్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్క నాగరాజు ఆధ్వర్యంలో గురువారం గనంలోని ఆమె నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యూనియన్ లీడర్స్‌గా కార్మికులకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు. ఏవైన సమస్యలు ఉంటే తనను సంప్రదిస్తే ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు లక్ష్మణ్, యూనియన్ ఉపాధ్యక్షుడు కృష్ణా, ఆఫీస్ కోఆర్డినేటర్ సురేష్, జాయింట్ సెక్రటరీ నాగార్జున, ఎస్.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పోతుల రాజేందర్‌కు సన్మానం



మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శి రాజేందర్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

హైదర్‌నగర్, జూన్26 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా నూతన మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శిగా పోతుల రాజేందర్ నియామకమైన సందర్భంగా ఆయన గురువారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని వివేకానందనగర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ పోతుల రాజేందర్‌ను సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో వీరపనేని శ్రీనివాస్‌రావు, మున్నూరు కాపుసంఘం నాయకులు చింతకింది భూమయ్య, నాయుడు, శ్రీనివాస్, రవి, సత్యనారాయణ, రాకేష్, అల్లం మహేష్, శ్రీనివాస్, సతీష్, ప్రవీణ్‌కుమార్, శేఖర్, సుప్రీత్, వంశీ, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తారమ్మ ఆలయం సుందరీకరణ పనుల పరిశీలన



చిత్తారమ్మ ఆలయ సుందరీకరణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదర్‌నగర్, జూన్26 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్‌లోని చిత్తారమ్మ ఆలయం సుందరీకరణ పనులను గురువారం కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కూకట్‌పల్లిలోని పురాతన ఆలయాలను పునర్నిర్మించి అన్ని మౌలిక సదుపాయాలకు ఇబ్బంది లేకుండా చేస్తున్నామన్నారు. దేవాలయం బాగుంటేనే ఊరు బాగుంటుందని దైవభక్తి మనుషుల్లో మానత్వాన్ని పెంచుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మాధవరం శ్రీనివాస్‌రావు, తులసీరావు తదితరులు పాల్గొన్నారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం



చెక్కులను పంపిణీ చేస్తున్న టీపీసీసీ ఉపాధ్యక్షుడు జగదీశ్వర్‌గౌడ్

హైదర్‌నగర్, జూన్26 (ఆంధ్రజ్యోతి): సీఎం రిలీఫ్‌ఫండ్ పేదలకు వరమని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జీ జగదీశ్వర్‌గౌడ్ అన్నారు. గురువారం సీఎం సహాయనిధి చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి పేద ప్రజలకు ఆర్థిక భద్రతను అందించే శక్తివంతమైన సాధనమని, మనవతా దృక్పథంతో ఈ సహాయం పొందిన ప్రతీ కుటుంబానికి కొంత ఊరటనిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో వివేకానందనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భాషిపాక యాదగిరి, సీనియర్ నాయకులు పరుశురాములు, వెంకట్, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, జూన్26 (ఆంధ్రజ్యోతి): రాయదుర్గం 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు రాయదుర్గం, మధురానగర్, రాయదుర్గం పీఎస్ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది. ఎస్కీ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు ఎస్కీ, ఎస్కీస్టాప్ కళాశాల ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.

హెచ్ఎంటీహిల్స్‌లో...

హైదర్‌నగర్, జూన్26 (ఆంధ్రజ్యోతి): హెచ్ఎంటీహిల్స్ 11కేవీ విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా ఉదయం 10నుంచి 1గంట వరకు అడ్డగుట్ట రోడ్డునెంబర్ 1,2, సమతానగర్‌లో విద్యుత్ ఉండదు. అదేవిధంగా శ్రీనివాసం ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 2నుంచి సాయంత్రం 5గంటల వరకు జయనగర్, మాధవినగర్, భాగ్యనగర్‌లో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుంది.

ఇదేమి చోద్యం..!



మాధవరం వంతెనపై వాహనాల పార్కింగ్

- అక్రమ పార్కింగ్‌కు అడ్డాగా మాధవరం వంతెన
- వాహనాల రాకపోకలకు అంతరాయం
- రాత్రయితే చాలు.. మద్యం ప్రియులకు నిలయం
- భయాందోళనలకు గురవుతున్న పాదచారులు, మహిళలు
- పట్టించుకోని కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు

హైదర్‌నగర్, జూన్26 (ఆంధ్రజ్యోతి): వివేకానందనగర్ డివిజన్ మాధవరం కాలనీ నాలాపై నుండి రాకపోకలు సాగించేందుకు నూతనంగా నిర్మించిన వంతెన అక్రమ పార్కింగ్‌కు అడ్డాగా మారింది. పగలూ రాత్రి తేడా లేకుండా పరిసర ప్రాంతాల వారు తమ కార్లు, ఆటోలు, వ్యాన్లు, ఈ వంతెనపై ఇరువైపులా నిలిపి ఉంచుతున్నారు. దీంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఉదయం పాఠశాలలు, కార్యాలయాలకు వెళ్లే వారితో ట్రాఫిక్ జాం ఏర్పడుతుంది. ఈ వంతెనపై వీధి దీపాలను ఏర్పాటు చేయకపోవడంతో ఈ ప్రాంతం రాత్రి సమయాల్లో మందుబాబులకు అడ్డాగా మారింది. ఇక్కడ వారు కార్లు నిలుపుకుని అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు. వీధి దీపాలు లేకపోవడంతో రాత్రి సమయంలో పాదచారులు, మహిళలు భయాందోళనలకు గురవుతున్నారు. అన్నీ సక్రమంగా ఉన్నా రోడ్డుపై నిలబడి చలాన్లు విధించే కూకట్‌పల్లి ట్రాఫిక్ పోలీసులు ఇక్కడ చేస్తున్న అక్రమ పార్కింగ్‌ను పట్టించుకోక పోవడం పలు విమర్శలకు తావిస్తోంది. ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకుని వంతెనపై నిలిపి ఉంచుతున్న వాహనాల పార్కింగ్‌కు అడ్డుకట్టవేసి ట్రాఫిక్‌జాం కాకుండా చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

> **అక్రమపార్కింగ్‌కు అడ్డుకట్టవేయాలి**
>
> మాధవరం కాలనీ వంతెనపై వాహనాలను అక్రమ పార్కింగ్ చేయడంతో కాలనీ వాసులు, వాహన దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో మద్యం తాగుతుండడంతో మహిళలు రాకపోకలు సాగించేందుకు భయపడుతున్నారు. ఎవరైన ప్రశ్నిస్తే వారిని దుర్భాషలాడుతూ వాగ్వాదానికి దిగుతున్నారు. ఇప్పటికైన ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాలి.
>
> - కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు, వీరస్వామి

మియాపూర్‌లో రేపు జగన్నాథ రథయాత్ర

హైదరాబాద్ సిటీ, జూన్ 26(ఆంధ్రజ్యోతి): మియాపూర్ ఇస్కాన్ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28వ తేదీన జగన్నాథ రథయాత్ర నిర్వహిస్తున్నట్లు అంతర్జాతీయ కృష్ణ చైతన్య సంఘం (ఇస్కాన్) మియాపూర్ టెంపుల్ అధ్యక్షులు శ్రీరాందాస ఒక ప్రకటనలో తెలిపారు. చందానగర్‌లోని ఆర్ఎస్ బ్రదర్స్ వద్ద రథయాత్ర ప్రారంభమై మదీనాగూడ, ఆల్విన్ క్రాస్ రోడ్డు, మియాపూర్ క్రాస్ రోడ్డు, జెపీ నగర్ వీధుల గుండా కొనసాగుతూ విశ్వనాథ్ గార్డెన్ వద్ద ముగుస్తుందని ఆయన తెలిపారు. రథయాత్ర జరుగుతున్న ప్రాంతంలో భక్తులకు తాగునీరు, పులిహోర ప్రసాదాలు అందజేస్తామన్నారు. యాత్రలో వివిధ రకాల సంకీర్తనలతో, నృత్యాలతో ఆధ్యాత్మిక శోభ సంతరించుకునేలా ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. అదే రోజు సాయంత్రం 6 గంటల నుంచి 10 గంటల వరకు విశ్వనాథ గార్డెన్‌లో సమావేశం ఉంటుందని, రథయాత్రలో భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని శ్రీరాందాస కోరారు.

స్టీల్‌గ్రేడ్స్ నాణ్యత విషయంలో రాజీపడొద్దు

ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ రామేశ్వర్‌రావు



కార్యక్రమంలో పాల్గొన్న ప్రతినిధులు

రాయదుర్గం, జూన్ 26(ఆంధ్రజ్యోతి): స్టీల్ వాడకం మనిషి నిత్య జీవితంలో ఓ భాగమైందని, సొంత ఇల్లు నిర్మించడం నుంచి ఆకాశమంత ఎత్తయిన భవనాలు, వాణిజ్య సముదాయాలు, వంతెనలు, లక్షలాది వాహనాల భారం తట్టుకునే రహదారులు వంటివి నిర్మించేటప్పుడు సరైన స్టీల్‌గ్రేడ్‌ను ఎంపిక చేసుకోవాలని ఎస్కీ డైరెక్టర్ డాక్టర్ జి.రామేశ్వరరావు అన్నారు. డిజైన్ ఆఫ్ స్టీల్ స్ట్రక్చర్స్ విత్ లేటెస్ట్ ఇండియన్ కోడ్స్ అంశంపై గురువారం కళాశాలలోని కన్వెన్షన్ సెంటర్ సెమినార్ హాల్‌లో వర్క్‌షాప్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామేశ్వరరావు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ నిర్మాణ రంగంలో ఉపయోగించే బీమ్‌లు, కాలమ్‌లు, కనెక్షన్‌లు, పైపు లు తదితర అన్ని ఐఎస్ స్టాండర్డ్స్ ప్రకారం మాత్రమే రూపకల్పన చేయాలని, నాణ్యత విషయంలో రాజీపడకుండా అవసరానికి అనుగుణంగా సరైన గ్రేడ్ స్టీల్‌ను ఎంపిక చేయడం అవసరమన్నారు. అనంతరం మహేంద్రా వర్సిటీకి చెందిన డాక్టర్ అతుల్లఖాన్ మాట్లాడుతూ స్టీల్‌కు అనేక గ్రేడ్స్ ఉన్నాయని, నిర్మాణ రకం ఆధారంగా వాటిని ఎంపిక చేయాలన్నారు. భారీ వర్షాల వల్ల కలిగే నీటి ప్రవాహాలు, తుఫానులు, సునామీలు భూకంపాలను తట్టుకునేలా ప్రత్యేక స్టీల్ గ్రేడ్స్ వాడాలని చెప్పారు. టీఎంటీ దేశశ్రీ ఇస్పాత్ సంస్థ మార్కెట్ హెడ్ రాజీవ్‌బిస్ట్ మాట్లాడుతూ స్టీల్ డిజైన్‌లో డెడ్ లోడ్, లైవ్‌లోడ్, విండ్‌లోడ్ వంటి వివిధ కోడ్స్‌ను అనుసరించాల్సిన ఉంటుందన్నారు. కార్యక్రమంలో నగరంలోని ప్రముఖ నిర్మాణ సంస్థ ఇంజనీర్లు, సివిల్ ట్రాన్స్‌పోర్టేషన్ ఇంజనీరింగ్ విభాగం, ప్రోగ్రాం ఆఫీసర్ సునీత పాల్గొన్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

చందానగర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేసిన ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పాపిరెడ్డికాలనీకి చెందిన హరినాథ్ (24) శివాజీ(25) ఇద్దరు మహారాష్ట్రలోని పర్లి నుంచి గంజాయిని తీసుకువచ్చి పాపిరెడ్డికాలనీలో అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. అందులో భాగంగా గురువారం సాయంత్రం 4గంటలకు గంజాయి విక్రయిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. వారి వద్ద నుంచి 1.3 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు తెలిపారు.

ఎంఐజీకాలనీలో చైన్ స్నాచింగ్



చైన్ స్నాచింగ్ పాల్పడిన వ్యక్తి

భెల్‌కాలనీ, చందానగర్, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): ఇంటిముందు ఊడుస్తున్న వృద్ధురాలి మెడలోనుండి బంగారు గొలుసు లాక్కెళ్లిన ఘటన చందానగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గల బీహెచ్ఈఎల్ ఎంఐజీకాలనీ ఫేజ్1లో గురువారం జరిగింది. బాధితురాలి వివరాల ప్రకారం.. ఎంఐజీకాలనీ ఇంటి నెంబరు 730లో నివాసముంటున్న శాంతిలక్ష్మి (72) గురువారం పొద్దున ఇంటి ముందు ఊడుస్తుండగా తెల్లస్కూటీపై వచ్చిన గుర్తు తెలియని వ్యక్తి ఆమె మెడలోని నాలుగు తులాల బంగారు గొలుసును లాక్కెళ్లాడు. వృద్ధురాలు గట్టిగా అరవడంతో స్థానికులు పరిసర ప్రాంతాల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో పోలీసులకు సమాచారం అందించారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న చందానగర్ పోలీసులు సీసీ కెమెరాలను పరిశీలించి దర్యాప్తు చేపట్టి నిందితుడిని పట్టుకున్నారు.

గంటల వ్యవధిలోనే నిందితుడి అరెస్ట్

మహిళ మెడలో నుంచి బంగారు గొలుసును అపహరణ జరిగిన వెంటనే గంటల వ్యవదిలోనే కేసును చందానగర్ పోలీసులు ఛేదించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు సీసీ కెమెరాలను పరిశీలించిన పోలీసులు నిందితుడిని గోపీనగర్‌లో నివాసం ఉండే అర్జున్‌కుమార్(19)గా గుర్తించి యువకుడిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. నిందితుడు మదీనాగూడలోని శ్రీచైతన్య కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్నాడు.

విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలి: కార్పొరేటర్



విద్యార్థులకు నోటు పుస్తకాలు అందజేస్తున్న కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి

భెల్‌కాలనీ, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో మెరుగైన బోధనలు అందించాలని భారతీనగర్ డివిజన్ కార్పొరేటర్ సింధూ ఆదర్శ్‌రెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలో గల ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు బీహెచ్ఈఎల్ సత్యసాయి సేవాసమితి.. ఐటీసీ పేపర్‌బోర్డ్ సంయుక్త ఆధ్వర్యంలో నోటుపుస్తకాలను అందచేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ, డివిజన్ పరిధిలో గల అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. పాఠశాలల్లో ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు ప్రణాళికను రూపొందించుకుని అందుకు తగ్గట్టుగా బోధన చేయాలన్నారు. కార్పొరేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో బోధనలు జరగాలని సూచించారు. నిరక్షరాస్యత నిర్మూలన కోసం ప్రతీ ఒక్కరు కృషి చేయాలని, అది అందరి బాధ్యతన్నారు. కార్యక్రమంలో సత్యసాయి సేవా సమితీ నిర్వాహకులు సత్యవతి, ఇందిరా, ప్రవీణ్, బీఆర్ఎస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి బీజేపీ నూతన కార్యవర్గం

హైదర్‌నగర్, జూన్26 (ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి డివిజన్ బీజేపీ నూతన కార్యవర్గం నియామకం గురువారం ఎంపిక చేశారు. ఆల్విన్‌కాలనీ పటేల్‌కుంటలోని పార్టీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు బాలుయాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్‌చార్జీ రవికుమార్‌యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రవికుమార్‌యాదవ్ మాట్లాడుతూ, వికసిత్ భారత్‌పై అవగాహన కల్పించారు. ఎంపికైన కార్యవర్గం పార్టీ బలోపేతానికి కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఉపాధ్యక్షుడిగా శివగౌడ్, కవిత, ప్రశాంత్, మురళీ, ప్రధాన కార్యదర్శు లు శ్రీకాంత్‌యాదవ్, సంపత్, కార్యదర్శులు కిరణ్, రజిని, సురేష్, మహేష్ కోశాధికారిగా విజయ్, కమిటీ సభ్యులు ఉన్నారు.

చదువుల్లో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్

కూకట్‌పల్లి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు చక్కగా చదువుని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. గురువారం ఆయన బాలానగర్ డివిజన్ ఫిరోజ్‌గూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య బోధిస్తారన్నారు. చదువుల్లో రాణిస్తేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందని, బాగా చదువుకోవాలని విద్యార్థులకు సూచించారు. పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు.



చెట్లను నరికివేసిన బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్ ఎస్టేట్ అధికారులు

బీహెచ్ఈఎల్‌లో నేలకొరుగుతున్న పచ్చని చెట్లు

భెల్‌కాలనీ, జూన్ 26(ఆంధ్రజ్యోతి): పర్యావరణ పరిరక్షణే తమ బాధ్యతంటూ ప్రకటిస్తున్న బీహెచ్ఈఎల్ యాజమాన్యం ఆచరణలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తోంది. విద్యుత్ వైర్లకు చెట్ల కొమ్మలు తగులుతున్నాయంటూ టౌన్‌షిప్‌లో ఏకంగా పెద్ద, పెద్ద చెట్లను నరికివేస్తుండడంపై పర్యావరణ ప్రేమికులు, విశ్రాంతి కార్మికులు, కాలనీవాసులు మండి పడుతున్నారు. ఒక పక్క ప్రభుత్వం లక్షల రూపాయలు ఖర్చు చేస్తూ వనమహోత్సవాల పేరిట పెద్ద ఎత్తున మొక్కలు నాటుతుంటే.. బీహెచ్ఈఎల్ టౌన్‌షిప్ ఎస్టేట్ అధికారులు అందుకు భిన్నంగా వ్యవహరిస్తూ పచ్చని చెట్లను నరికివేస్తున్నారు. నెలరోజుల పాటు పర్యావరణ దినోత్సవాలను జరుపుకుంటామని ఒక పక్క ప్రకటిస్తూ జూన్ 5న పర్యావరణ ర్యాలీని నిర్వహించి హంగు ఆర్భాటాల మధ్య ప్రచారాలు సాగించిన యాజమాన్యంతో చెట్లను పరిరక్షించాల్సిందిపోయి వైర్లకు కొమ్మలు తగులుతున్నాయనే సాకుతో ఏకంగా చెట్లనే వేళ్లతో సహా నరికివేస్తున్నారు. దీనికి ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు, కార్మికులు కోరుతున్నారు.



విద్యార్థిని సన్మానిస్తున్న ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

నీట్‌లో ప్రతిభ చూపిన విద్యార్థికి సన్మానం

హైదర్‌నగర్, జూన్26 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ మాతృశ్రీనగర్‌కు చెందిన కాకర్ల జీవన్‌సాయికుమార్ నీట్ 2025 పరీక్షల్లో ఓపెన్ క్యాటగిరిలో 18వ ర్యాంకు, రెండు తెలుగు రాష్ట్రాల్లో ఫస్ట్ ర్యాంకు, దక్షిణ భారతదేశంలోనే అత్యధిక మార్కులు 670/720 సాధించాడు. గురువారం ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీని జీవన్‌సాయి కుమార్ మర్యాదపూర్వకంగా కలిశాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థినిని శాలువాతో సత్కరించి అభినందించారు. నీట్‌లో తెలుగు రాష్ట్రంలో మొదటి ర్యాంకు సాధించడం గొప్ప విషయమన్నారు. భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జీవన్‌సాయికుమార్ తండ్రి గంగాధర నాగకుమార్, కాలనీ అధ్యక్షుడు అనిల్,సెక్రటరీ నాగరాజు పాల్గొన్నారు.

విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలి



ఎంఈఓకు ఫిర్యాదు చేస్తున్న విద్యార్థి సమాఖ్య నేతలు

గచ్చిబౌలి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి మండలం పరిధిలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పాఠ్యపుస్తకాలను విక్రయిస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలపై తగిన చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య డిమాండ్ చేసింది. ఈ మేరకు గురువారం మండల విద్యాధికారి వెంకటయ్యకు వినతి పత్రం సమర్పించారు. మండలం పరిధిలో వందలాది ప్రైవేటు పాఠశాలలు ఇష్టాను సారం ఫీజులు వసూళ్లు చేస్తూ దోపిడీకి పాల్పడుతున్నాయని ఆరోపించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తిస్తున్న పాఠశాలలపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు. లేని పక్షంలో విద్యార్థి సంఘాలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా నాయకులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం

- అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం
- పలు చోట్ల అవగాహన కార్యక్రమాలు

రాయదుర్గం, జూన్26 (ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ రాయదుర్గం సెక్టార్ ఆధ్వర్యంలో మధురానగర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో నిషాముక్త్ భారత్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సీడీపీఓ కవిత, సూపర్‌వైజర్ ఇందిర, డాక్టర్ సుధా, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఇన్‌చార్జీ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న పోలీసులు, జేఎన్‌టీయూ విద్యార్థులు



రాయదుర్గం సెక్టార్ ఆధ్వర్యంలో ఐసీడీఎస్ అధికారులు, విద్యార్థులు

భవిష్యత్ నాశనం చేసుకోవద్దు: ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి

హైదర్‌నగర్, జూన్26 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మాదక ద్రవ్యాలు వద్దు.. జీవితం ముద్దు అని కేపీహెచ్‌బీ పోలీస్ స్టేషన్ సిబ్బంది కూకట్‌పల్లి జేఎన్‌టీయూ వద్ద సే నో టూ డ్రగ్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కేపీహెచ్‌బీ ఇన్‌స్పెక్టర్ రాజశేఖర్‌రెడ్డి హాజరై మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు అలవాటు కాకూడదని, వారి భవిష్యత్ ను వారే సరిదిద్దుకోవాలని సూచించారు. విద్యార్థులు క్రీడారంగంలో రాణించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకున్న వారు ఐఏఎస్, ఐపీఎస్‌లు అయ్యారన్నారు. దేశ భవిష్యత్ విద్యార్థుల చేతుల్లో ఉందని, ఎదిగే వయస్సులో గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని సూచించారు. ఎవరికైనా డ్రగ్స్ గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. కార్యక్రమంలో కేపీహెచ్‌బీ ట్రాఫిక్‌ఇన్‌స్పెక్టర్ జానయ్య, డీఐ రవికుమార్, ఎస్సైలు లింగం, మోనికారెడ్డి, శ్రీలతారెడ్డి, రూప, పోలీస్‌సిబ్బంది, జేఎన్‌టీయూ సిబ్బంది పాల్గొన్నారు.

లింగంపల్లి ఉన్నత పాఠశాలలో..

గచ్చిబౌలి, జూన్ 26 (ఆంధ్రజ్యోతి) : లింగంపల్లి ఉన్నత పాఠశాలలో గురువారం అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వ్యతిరేక దినోత్సవంను రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, చందానగర్ పోలీసులు ఘనంగా నిర్వహించారు. శేరిలింగంపల్లి, గోపీనగర్ సెక్టార్ లింగంపల్లి ఉన్నత పాఠశాలలో ఈ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కోమలి, మాధూరిలు మాదక ద్రవ్యాల వల్ల నష్టాలను వివరించారు. వీటిని వాడకం వల్ల కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరించారు. పోలీసులు అశోక్, శ్రీశైలం లు మాట్లాడుతూ 1908, మరియు 100 నంబర్ల టోల్‌ఫ్రీ నంబర్ల ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి వెంకటయ్య, ఉపాధ్యాయులు శైలజ, తదితరులు పాల్గొన్నారు.

కూకట్‌పల్లి కళాశాలలో..

కూకట్‌పల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా తెలంగాణ మత్తు పదార్థాల నిరోధకశాఖ ఉత్తర్వులను అనుసరించి కళాశాలలో వివిధ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు బాగు చదువుకుని ఉన్నతస్థాయికి చేరుకోవాలని, చెడు అలవాట్లకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ, మాదక ద్రవ్య వ్యతిరేక బృందం కన్వీనర్ శ్రావణి, డాక్టర్ లక్ష్మయ్య, విశ్వేశ్వరశర్మ, డాక్టర్ ఉత్తర ఫాల్గుణితో పాటు పలువురు పాల్గొన్నారు.



విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ప్రిన్సిపాల్ అలివేలు మంగమ్మ